తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయాలి : మంత్రి బొత్స

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1, 2 తరగతులకు స్మార్ట్ టీవీలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, వాటి విద్యార్థులతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం ప్రారంభించకపోతే రద్దు వారంలో రెండుసార్లు పాఠశాలలు సంద ర్శించాలి. సమన్వయంతో ప్రజలకు సేవ లందించా రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స

సత్యనారాయణ అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో 3వ తరగతి నుంచి డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు , 1,2 తరగతులకు స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటి రక్షణ కోసం ప్రతీ పాఠశాలకు ఒక వాచ్‌మెన్‌ను నియమించడమే కాకుండా, సిసి కెమేరాలను కూడా అమర్చనున్నట్లు వెల్ల డించారు. ఎంపీపీ మీసాల విజయలక్ష్మి అధ్య క్షతన ఎంపిడిఓ కార్యాలయంలో మంగళ వారం జరిగిన గరివిడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవ సాయం, విద్య, వైద్యారోగ్యం, గృహనిర్మాణం, స్త్రీశిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సర్వసభ్య సమా వేశంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎం.అప్పా రావు, డిఆర్‌డిఏ పీడీ ఎ.కల్యాణ చక్రవర్తి, డిఇఓ కె.వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు.

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని రైతులకు అసౌకర్యం కలగకుండా సేకరించాలని విజయనగరం జడ్పిటీసి కెల్ల శ్రీనివాసరావు తో పాటు ,ఎమ్పిపి మామిడి అప్పలనాయుడు అధికారులకు సూచించారు. ఈరోజు విజయనగరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుమారు 20 శాఖలపై సమీక్ష నిర్వ హించి ఆయా శాఖల అభివృద్ధిని, పని తీరును అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణపై సమ గ్రంగా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నష్టం చేకూర్చ కుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. అదే విధంగా నాడు నేడు పనులపై దృష్టి సారించాలని పనులు వేగ వంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ, ఎమ్మార్వో, ఆయ గ్రామాల ఎంపిటీసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు .

అక్కివరంలో గడపగడపకూ మన ప్రభుత్వం

విశాలాంధ్ర - డెంకాడ : 2వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు. మాన్యం కల్లాలు, యాత పేటలో పర్యటించి ఈ మూడేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడగగా తమకు జగన్ గారి ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుంది అని ఎమ్మెల్యేకి తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డేంకాడ మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎపీపీపీ తమ్మినాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ చింతపల్లి రాముర్తి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర - మెంటాడ : పాలూరు నియోజకవర్గం మెంటాడ మండలం, కైలాం గ్రామ సచివాలయం పరిధిలో కైలాం, అమరాయివలస, చింతలవలస గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్న దొరకు మహిళలు హారతు లిచ్చి, పుష్ప వర్షాలు కురిపిస్తు ఆయనకు భ్రమరదం పెట్టారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకుంటూ.. జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలతో మాట్లాడుతూ నవరత్నాలు లో భాగంగా మీకు ఎన్ని పథకాలు అందాయి ఇంకా పథకాలు అందటం లేదా, అందకపోతే మా దృష్టికి తీసుకువస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ లు సారిక ఈశ్వరరావు, పి. దుర్గ, గ్రామ సర్పంచ్‌లు గండి శ్యామలాదేవి, మాదిరెడ్డి అప్పన్న, కలిశెట్టి సూర్యనారాయణ, చల్లపేట ఎంపీటీసీ చప్ప సూర్యకుమారి, వైఎస్ఆర్ సీపీ నాయకులు, బాయి అప్పారావు, సర్పంచులు రాయి పల్లి రామారావు, కూని బిల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

ఉదయం 7 గంటలకే విధుల్లోకి..

విశాలాంధ్ర - జామి : ప్రభుత్వ ఉద్యోగమంటే ఉదయం 10 గంటల నుంచి సాయ ంత్రం 5గంటల వరకు అనేది అందరికీ తెలిసిన విషయం. కానీ జామి తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది సమయాన్ని ప్రకారం కాకుండా పనిపూర్తి చేయాలనే తపనతో పనిచేస్తున్నారు. ఒక్కోసారి ఉదయం 7గంటలకే తహశీల్దార్‌తో పాటు మొత్తం సిబ్బంది హాజరై పనిలో తమ చిత్తశుద్దిని నిరూపించు కుంటున్నారు. సమయ పాలన లేని ఈఉద్యోగాన్ని వారు ఎంతో ఇష్టంగా చేయడం విశేషం.. వివరాల్లోకి వెళితే.. జామి తహశీల్దార్‌గా విదుల్లోకి వచ్చిన జి. హేమంత్‌కుమార్ కేవలం రెండు నెలల్లోనే కార్యాలయ రూపురేఖలతోపాటు సిబ్బంది పనితీరులో మార్పు తెచ్చారనే చెప్పాలి. కార్యాలయంలో ప్రజలుకు సంభందించిన పనులను పెండింగ్‌లో ఉంటే ఆయన ఊరేకునేది లేదు. అలా అని సంభందించిన సిబ్బందితో ఆగ్రహం చూపించరు. వారికి తగిన రీతిలో నచ్చజెప్పి వారితోనే పనిచేయిస్తున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర - గజపతినగరం : ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ గజప తినగరం ప్రాంతీయ ఆసుపత్రి వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో మంగళ వారం నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం 549 జీవో ప్రకారం 16 వేల రూపాయల జీతం అందించాల్సి ఉండగా తక్కువ జీతం అందిస్తున్నారని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 15 నుండి 20 తేది వరకు దశలవారీగా పోరాటం చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ఈరోజు పారిశుధ్య నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు నారా యణమ్మ, పార్వతి పాల్గొన్నారు.

సీతం కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : బాలల దినోత్సవం సందర్భంగా, 'విజయ దుర్గా యువజన సంఘం' సీతం కళాశాలలో మేనేజ్‌మెంట్ స్టడీస్ డిపార్ట్‌మెంట్ కలిసి విద్యార్థుల కోసం క్రీడల పోటీలు నిర్వహించింది. ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యుడు ఎంఆర్. ఇందుకూరి రఘురాజు, కేసలి అప్పారావు , బాలల హక్కుల కమిషన్, ఆంధ్రప్రదేశ్, విజయనగరం నెహ్రూ యూత్ కమిటీ జిల్లా యువజన అధికారి జి. విక్రమ్ ఆదిత్య , విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఎల్తమాష్ హాజరు అయ్యారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు, సలహాలు సూచించారు.బాలికలను రక్షణగా మరియు సురక్షితంగా ఉండాలని సూచించారు. చివరి రోజు క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, ఖో-ఖో మరియు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలు మరియు రన్నర్లకు బహుమతులు అందించారు.ముఖ్య అతిథులు మరియు గౌరవ అతిధులను సత్కరించారు.డైరెక్టర్ సత్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డాక్టర్ ఎం. శశిభూషణరావు , విజయ దుర్గ యువజన సంఘం అధ్యక్షురాలు కె.చంద్రిక, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ఓడి డా.ఎస్. వరూధిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ కృషి అమోఘం : ఎమ్మెల్సీ ఇందుకూరి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వ కృషి అమోఘమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండల కేంద్రం చింతబడి పాఠశాల ఆవరణలో నాడు-నేడు పథకం క్రింద రూ.14 లక్షల వ్యయంతో చేపట్టిన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ రఘురాజు మంగళవారం శంఖుస్థాపన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటీసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, సీడీపీఓ ఉమ, సర్పంచ్ జి.సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను బంగార్రాజు పరామర్శ

విశాలాంధ్ర - భోగాపురం : మండల ముంజేరు పంచాయతీ పిట్టపేట గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లులు కాలిపోయిన కుటుంబాలను టిడిపి కార్యదర్శి కర్రోతు బంగార్రాజు పరామర్శించారు. పిట్టపేట గ్రామంలో బైరెడ్డి ఆదమ్మ, బైరెడ్డి లక్ష్మి ఇల్లులు మూడురోజులు క్రితం అగ్నిప్రమాదానికి గురయ్యి పూర్తి కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న బంగార్రాజు తన వంతు సహాయంగా ఒక్కొకరికి 2000 రూపాయలు నగదు,25కేజీల బియ్యం, చీర, లుంగీ, తువాలు, చాప, 12 రకాల నిత్యావసర వస్తువుల, వంట పాత్రలు అందించారు. అదే విధంగా ఇల్లు నిర్మాణానికి 50 బస్తాల సిమెంట్ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నీలపు అప్పలరామిరెడ్డి, ముంజెరు ఎంపీటీసీ పిడుగు వెంకట సత్యం,పార్లమెంట్ మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి ఎల్లాజి, టిడిపి సీనియర్ నాయకులు కోరాడ తాతారావు పాల్గొన్నారు.

లాభాలు మీకు ..పొల్యూషన్‌తో రోగాలు మాకా ?

విశాలాంధ్ర - పుసపాటి రేగ : ఫార్మా కంపెనీల వల్ల వచ్చే పొల్యూషన్‌తో స్థానిక ప్రజలు రోగాల పాలవుతుంటే దానిని పట్టించు కోకుండా కంపెనీలు మాత్రం కాసులు ని స్థానికులు ఎటువంటి ఉపకారం పడే పనులు చేయట్లేదని ఈ ప్రవర్తన మీకు మంచిది కాదని స్థానిక ఎమ్మెల్యే పడుకొండ అప్పల నాయుడు అన్నారు. మండలంలోని మంగళవారం నాడు జరిగిన కుప్పెర్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వసతి గదుల భూమి పూజ ఆయన హాజరయ్యారు. కోటి యాభై లక్షల సొంత నిధుల తో మైలాన్ సంస్థ నిర్మించనున్న ఆరు గదుల బిల్డింగ్ కి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలాన్ కంపెనీ యాజమాన్యంపై నిప్పులు చెరుగారు. మేము స్థానికంగా కర్మాగారాలు వస్తే స్థానికంగా అభివృద్ధి చెందుతుందని దానివల్ల కొంత పొల్యూషన్ వచ్చి స్థానికులకు జబ్బులు వచ్చినప్పటికీ అభివృద్ధి జరిగి తర్వాతి తరాలు సుఖంగా బతుకు తాయని కంపెనీలను ఆహ్వా నించామని, కంపెనీలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా చూసు కున్నప్పటికీ కంపెనీ స్థానికులను అస్సలు పట్టించుకోలేదన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో గంగన్నపాడు గ్రామంలో మంగళవారం సాయింత్రం గడప గడపకు కార్యక్రమం నిర్వహించిన బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన్నప్పల నాయుడు. ప్రతి గడప గడపకు ప్రజలవద్దకు వెళ్ళి వైఎస్సార్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా అందిస్తున్న పథకాలు మీకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. వాలంటీర్‌లు నిరంతరం మీకు అందుబాటు లో ఉంటున్నారా లేదా, సచివాలయ సిబ్బంది మీరు వెళ్ళేసరికి మీ పనులు సక్రమంగా చేస్తున్నారా లేదా, మీకు ఇంకేమయిన సమస్యలు ఉంటే నాతో చెప్పండి అని, అధికారులుతో మాట్లాడి మీ సమస్యను పరిస్కరిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు ఈ గడప గడపకు కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి ఉద్యోగస్తులు, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు పంపిణీ : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 30 లక్షల పైచిలుకు ఇళ్ళు మంజూరు చేశారని దానిలో భాగంగానే ఇళ్ళు పట్టాలు పంపిణీ చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండలంలో గోపాలరాయుడు పేట పంచాయతీ పరిధిలో గల బట్టివలస, కొత్తబట్టివలస, అక్కేనవలస, గ్రామలకు చెందిన 26మంది లబ్దిదారులకు ఆయన చేతుల మీదుగా ఇళ్ళు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం వైస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా గ్రామంలో పలువుకి ఆయన కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడి గిరిజన ప్రజలతో మమేకం అయ్యి గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజారావు,ఎంపీడీఓ అల్లు భాస్కరరావు, మాజీ సర్పంచ్ అక్కేన గౌరమ్మ,వంగపండు వెంకట రమణ, హౌసింగ్ డి.ఈ.అప్పయ్య, వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'కి విశేష స్పందన

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో చినకాద సచివాలయం పరిధిలో గల కన్నాం గ్రామంలో మంగళవారం గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి పథకాలు అమలు చేయలేదన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే వైసీపీ ధ్యేయమన్నారు.

21, 22 తేదీలలో జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలలో భాగంగా ఈనెల 21,22 తేదీలలో ప్రభుత్వ, ప్రయివేటు మేనేజ్మెంట్ పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వేణుగోపాలపురం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ నల్లా తిరుపతి నాయుడు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఆసక్తిగల వారు ఈనెలవ19 తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఓకల్ మ్యూజిక్, ఇన్స్టుమెంటల్ మ్యూజిక్, డాన్స్ పోటీలు నిర్వహించనున్నామన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగు తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు మంగళవారం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై ప్రక్రియపై గ్రామీణ మండల వ్యవసాయ శాఖ అధికారులు, సహాయ కులతో సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు సలహాలు సలహాలను తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ 2022-23 ఖరీఫ్ సీజన్లో వరి వంట పండించి కోతకు సిద్ధం అవుతున్న రైతులు వద్దనుంచి ధాన్యం కొనుగోలు కోసం

ప్రభుత్వమే నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో కొను గోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ముందు నుంచే అన్ని గ్రామాలలో గల రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులు పండించిన పంట ఇప్పటికే ఆన్లైన్లో ఈకేవైసి చేయించడం జరిగిందన్నారు దానికి అనుగుణంగా వాలంటీర్లు వారీగా ఎంత మంది రైతులు, ఎంత పంట దిగుబడి వస్తుంది అన్నది ముందస్తుగానే అంచనా వేసు కుని మండల, జిల్లా అధికారులకు సమగ్రమైన వివరాలతో కూడిన జాబితా లి అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మా, ఏ ఏం సి చైర్ పర్సన్ ఏం భాగ్యశ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి రేఖ, మండల పార్టీ అధ్యక్షులు బి రమేష్, స్థానిక సర్పంచ్ బి రామీ నాయుడు, వివిధ రైతు భరోసా కేంద్రాల విఏఏలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా కమిటీ పార్వతీపురంలో జరిగిన సమావేశంలో మంగళవారం ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గా ఎమ్. రత్న కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి.చంద్ర మౌళి, కోశాధికారిగా ఎం.డీ.ఫరూక్, ఉపాధ్యక్షులుగా కె.వి.నాగేశ్వర రావు, కె.చిన్నారావు, సంయుక్త కార్యదర్శులు గా సీహెచ్ సీతారాం, కిల్లక రాజు, తాడంగి సాయిబాబు, పల్ల సురేష్, కమిటీ సభ్యులు గా వి.శ్రీనివాసరావు, జీ.చంద్ర మౌళి, కిల్లక పోలారావు, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు, పంచాయతీ రాజ్ ఈఈ ఎం.వీ.ఆర్ కృష్ణజీ మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేసి, ఈమన్యం ప్రాంతాల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా వేదిక పనిచేయాలని సూచించారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నేడు జిఎంవలస మండలం చిన మేరంగిలో నిర్వహిస్తున్న మేళాను నిరుద్యోగులు సద్వినియోగ పరచుకోవాలని ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు మంగళ వారం ఆమె స్వగృహంలో జాబ్ మేళా గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన మేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. సాలూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం, తుని, విజయ వాడ, తిరుపతి, శ్రీసిటీ వంటి నగరాలలో ప్రముఖ కంపెనీలలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని తెలిపారు. పది, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐ.టి.ఐ, డిప్లొమా, బీటెక్ చదివిన అభ్యర్థులు అర్హులని అన్నారు. వేతనం పది వేల నుండి ముప్పై వేల వరకూ ఉంటుందని వివరించారు. కనీసం పదవ తరగతి చదివిన వారికి కనీసం రూ.10 వేలు వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశం ఉంటుందని అన్నారు. అభ్యర్థులు వారి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ లు ,ఫొటోలు తీసుకురావాలని వివరించారు. వివరాలకు 8978878557, 6305110947, 6303493720, 8555909899 నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు.

కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర - బెలగాం : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో బాగంగా కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే నవంబరు 15వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు జరుగుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ ఇంఛార్జి అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు తెలిపారు. పార్వతీపురం పట్టణంలో జరుగుతున్న సర్వే కార్యక్రమంలో ఆయన స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా చర్మంపై స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, లావుగా నొప్పితో కూడిన నరములు, చేతులు, పాదాలు తిమ్మిర్లు, నొప్పి తెలియని పుండ్లు చేతులు, పాదాలపై వుండటం మొదలగు లక్షణాల ద్వారా ఈ కుష్టు వ్యాధిని గుర్తించవచ్చని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు (ఎండిటి) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాధి ద్వారా అంగ వైకల్యం, (లెప్రొసీ గ్రేడ్ - 2) వున్న వారికి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు

విశాలాంధ్ర - పార్వతీపురం : గిరిజన విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలు ఈ నెల 16వ తేదీ నుండి జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.సూర్యనారాయణ తెలిపారు. జన జాతీయ గౌరవ దినం సందర్భంగా పార్వతీపురం గిరిజన సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్వతీపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒక్క రోజు జరుగుతుందని చెప్పారు. ఈ నెల 12న జిల్లాలో నాలుగు క్లస్టర్స్ లో పోటీలు నిర్వహించి అందులో విజేతలు, ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా పోటీలకు పంపిస్తారని తెలిపారు. సుమారు 4 వందల మంది విద్యార్థులు పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాడ్మింటన్, ఆర్చరీ, అథ్లెట్స్‌తో పాటు, వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్, డాన్స్ మొదలగు విభాగాలలో పోటీలు జరుగునని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో విజేతలు ఈ నెల తేది 18 నుండి 21 వరకు విశాఖ పట్నంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. క్రీడలు పర్యవేక్షణ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ యం. వాసుదేవరావు నాయుడు ఆధ్వర్యంలోను, సాంస్కృతిక విభాగం సంబంధించి పోటీలు సి.హెచ్. మోహన్ రాయుడు ఆధ్వర్యంలో జరుగనున్నాయని తెలిపారు.

జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సి పాలిటీలో జగనన్న లేఔట్లలో నిర్మితమవుతున్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జోగారావు అధికారులను ఆదే శించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ శాఖ గృహ నిర్మాణ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నవరత్నాలు ప్రజలందరికీ ఇల్లు పథకంలో భాగంగా పార్వతీపురం నియోజక వర్గంలో చేపట్టిన గృహ నిర్మాణాలను వేగ వంతం చేయాలని అధికారులను సూ చించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇల్లు కట్టుకునే విధంగా, ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూసేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవడం జరుగు తుందని అందులో భాగంగానే ఇంటి స్థలం, ఇల్లు వచ్చిన ప్రతి ఒక్క లబ్ధిదారులు వాటి ఫలాలు పొందే విధంగా సత్వరమే ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసుకోవాలని అందుకు అవసరం అయిన చర్యలు మున్సిపల్ అధికారులు అంతా సమన్వయం చేసుకుని ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు.

జగనన్న ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయండి

- గృహ నిర్మాణశాఖ పీడీ రఘురాం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో జగనన్న కాలనీలో ఇళ్ళను త్వరితగతిన నిర్మాణాలు చేయండని గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు రఘురాం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పెద బోగిలి గ్రామ పంచాయతీలో జగనన్న లే అవుట్ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ళ స్థలా లలో నిర్మాణాలు వేగ వంతంగా పూర్తి చేయాలని కోరారు. మండలములో 2515 ఇళ్లకు ఇంకా 750 ఇల్లను ప్రారంభం చేయలేదని, వారంతా సత్వ రమే పనులు ప్రారంభం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ జూనియర్ ఇంజనీర్ జానకీరామ్, సర్పంచ్ తేరేజమ్మ, ఎంపీ టీసీలు కిరణ్, సూర్య నారాయణ, ఉప సర్పంచ్ అరవింద్, సచివాలయం ఇంజనీర్ సంతోష్, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఖరీఫ్ సీజన్ లో ధాన్యం పండించిన ప్రతి రైతు నుండి లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయశాఖ పత్యేక ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లుపై కమీషనరు అనిల్ కుమార్, మేనేజింగు డైరెక్టరు వీరపాండ్యన్ తో కలిసి జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లు, మార్కెటింగు, వ్యవసాయశాఖ అధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమీక్ష నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గోనె సంచులు (గన్ని బ్యాగులు) సిద్దం చేసుకోవాలన్నారు. తేమ నిర్ధారణ, నాణ్యత నిర్ధారణకు సిబ్బందికి శిక్షణ యివ్వాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం సేకరణ కార్యక్రమం జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎమ్.దేవుల నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పనుకుపేట, గాదెలవలస గ్రామ పంచాయతీల్లోని పలు అంగన్వాడీ కేంద్రాలను, పాట శాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి, ఈఓపిఆర్డీ వర్మలు మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం గూర్చి, పిల్లలకు బోధన తదితర అంశాలపై ఆరాతీసారు. పాటశాలలో మధ్యాహ్న భోజ నంను రుచి చూసి విద్యార్థులకు భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాటశాలల ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై ఇంటింట సర్వే



విశాలాంధ్ర - సీతానగరం : కుష్టు వ్యాధి నివారణపై నేటి నుంచి డిసెంబరు 5వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని సీతానగరం, పెదంకలం పిహెచ్‌సి వైద్యాధికారులు శిరీష, రాదాకాంత్, ఉషారాణిలు తెలిపారు. మంగళ వారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం సర్వే నిర్వహణపై రెండు పిహెచ్‌సిలలో ర్యాలీలు, అవగాహణ కార్యక్రమాలు నిర్వహించారు. సర్వేలో ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం, పురుష వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని తెలిపారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉన్నవారు, కనుబొమ్మలు, రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనుబొమ్మలు మూతపడటం లాంటివి ఎవరికైనా ఉంటే వారు స్వచ్ఛందంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రంకి వచ్చి వివరాలను అందించాలని అన్నారు. కుష్టు వ్యాధి సులభంగా అంటుకునే అంటు వ్యాధి కాదని, ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాధి అని వివరించారు. క్షయ వ్యాధికి కారకమైన మైక్రో బాక్టీరియావల్ల కుష్టు వ్యాధి వస్తుందని చెప్పారు. జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కుష్టు వ్యాధి చర్మం అసలు రంగు కంటే ముదురు లేదా లేతరంగులో ఉండే మచ్చల ద్వారా ఈ వ్యాధిని గుర్తిస్తారన్నారు.

ఆసుపత్రిలో రోగులకు భోజన సదుపాయం కల్పించాలి



విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో గల రోగులకు, బాలింతలకు భోజన సదుపాయం సక్ర మంగా అందుటలేదని వెంటనే స్పందించి మంగళవారం తెలుగుదేశం పార్టీ తరఫున నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి ఆధ్వర్యంలో, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవితో కలసి ఏరియా ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారితో మాట్లాడి తరువాత భోజనాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏరియా ఆసుపత్రిని ఏవిధంగా ఉండేదో ఈ రోజు ఏ విధంగా ఉందో తెలుస్తుందని, ఆసుపత్రి క్లీనింగ్ విషయంలో, భోజన సదుపాయంలోను తెలుగుదేశం పార్టీ హయాంలో పారదర్శకత పాటిస్తూ ఆసుపత్రి ప్రతిష్టను పెంచామని, ఈరోజు వైసిపి ప్రభుత్వం ఆసుపత్రి యొక్క ప్రతిష్ఠను దిగుజారుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవి, 21వ వార్డ్ కౌన్సిలర్ బడే గౌరి నాయుడు, సీతానగరం మండల పార్టీ అధ్యక్షులు కొల్లు తిరుపతిరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల రుణాలకు సంప్రదించాలి : జేసీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : దివ్యాంగుల రుణాలకు సంప్రదించాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యా లయంలో ఎస్ హెచ్ ఎఫ్‌డిసి దివ్యాంగుల రుణాల లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించారు. 15 మంది లబ్ధిదారులకు రూ. 35 లక్షలు విడుదల చేయాల్సి ఉందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దివ్యాంగులు శాఖకు సంప్రదించాలన్నారు .

కార్తీక వనభోజనాలు ఐక్యతకు, ఆధ్యాత్మికతకు నిలయాలు

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : కార్తీక వనభోజనాలు ఐక్యతకు, ఆధ్యాత్మికతకు నిలయాలని నగర మేయర్ శ్రీమతి వెంపటాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి లు అన్నారు. మంగళవారం నగరంలోని కస్పా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాజారావు మేడ నందు నిర్వహించిన కార్తీకమాస వన సమారాధన విందు భోజనం కార్యక్రమాన్ని వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరికి నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఐక్యత మరింత గట్టి పడుతుందని అన్నారు. అందరూ ఒకటే భావం అన్న సందేశం కూడా ఈ వనభోజనాల వల్ల తెలుస్తుందని అన్నారు. కస్పా ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ ఐక్యతగా ఉంటూ, సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. సంఘం అధ్యక్షులు వెత్సా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి కార్తీక మాసం సందర్భంగా వన భోజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రెండు వేల మందికి పైగా అన్న ప్రసాద వితరణ అందించడం జరిగిందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గారి సూచనలతో సంఘాన్ని ముందుకు తీసుకు వెళుతూ, ప్రజాహిత కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతి దేవి, సంఘం కార్యదర్శి ముత్యాల నాగేశ్వరరావు, కోశాధికారి కోలగట్ల కామేశ్వరరావు, ప్రాజెక్ట్ చైర్మన్ ముత్యాల శ్రీనివాసరావు, సిరం గవరరాజు, గ్రంధి సూర్యారావు, చెక్క కృష్ణ కాంతులతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

32 యూనిట్లుగా పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : వరి పంటకు, మండలం మొత్తం 32 యూనిట్లుగా విభజించడం జరిగిందని మొత్తం 128 పంటకోత ప్రయోగాలు నిర్వహించటం జరుగుతుందని తహ సీల్దార్ శివ న్నారాయణ అన్నారు మంగళవారం మండలంలోని గోపాలపురంలో పంట కోత ప్రయోగమును నిర్వహించారు. ఒక యూనిట్‌లో వచ్చిన దిగుబడి ఆధారంగా పంటల ఇన్సూరెన్స్ మొత్తం గ్రామ యూనిట్‌గా నిర్ణ యించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ గణాంకాధికారి, డి.ఉమా మహేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.సునీల్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి యూ.శ్రీనివాస్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి, సాయి గణేష్, రైతులు పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తజనం..ఎండలోనే భక్తులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ వారిని దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు ఉదయం నుండే దేవాలయం వద్ద పోటెత్తారు. అయితే భక్తులకు కనీసం సదుపాయాలు లేక దర్శనం కోసం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కార్తీక మాసం మూడవ మంగళవారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు సుదీర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. అమ్మవారి దేవాలయం వద్ద నుండి మూడు లంతర్లు మీదుగా అజంతా హొటల్ వద్ద వరకు, అటువైపుగా సుమారుగా మినర్వా థియేటర్ వద్ద వరకు లైన్ లో భక్తులు ఉన్నప్పటికీ వారికి సదుపాయాల కల్పించడంలో దేవస్థాన సిబ్బంది విఫల మయ్యారు. ముఖ్యంగా బాలింతలు, వికలాంగుల సైతం ఎండలోనే ఉండి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. కనీసం దేవస్థానం అధికారులు లైన్లో ఉన్న భక్తులను సైతం అదుపు చేసేందుకు ప్రయత్నం చేయలేదు. దీంతో అక్కడక్కడ స్వల్ప తోపులాటలు కూడా జరిగాయి. భక్తుల సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో చేసేదేమీ లేక దేవస్థానం అధికారులు చేతులెత్తేశారు. కనీసం మంచినీటి సదుపాయం కూడా లైన్ లో కల్పించలేదని పలువురు భక్తులు ఆరోపించారు. ఇదిలా ఉండగా పైడితల్లమ్మ వారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులంతా అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.

ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ శ్రీరామరక్ష : గణపతినీడి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ శ్రీరామరక్ష అని వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జాతీయ పత్రికాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి నేటి వరకు ప్రతీ విషయంలోను సమాజాన్ని పత్రికలు జాగృతం చేస్తూనే ఉన్నాయని, పాత్రికేయ వ్యవస్థ ఎంతో ఉన్నత విలువలుగకలిగిన పవిత్రమైన వ్యవస్థ అని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా కీలకపాత్రను పోషిస్తుందని అన్నారు. 2022 సంవత్సరానికి గాను జాతీయ పత్రికాదినోత్సవ పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయులు వంచాది అప్పారావుకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి శ్రీనివాసరావు పురస్కారాన్ని ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు కంచర్ల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం సుభద్రాదేవి, ఉపాధ్యక్షులు ఎ.శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు లింగాల నరసింగరావు, వివిఎస్ఎన్ కుమార్, పిజె.శర్మ, ఎం.రవికుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గరుగుబిల్లి శాఖ గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు పాఠకులు గ్రామ ప్రజలు తదితరులు అందరూ పుస్తక ప్రదర్శనను గ్రంథాలయమునకు వచ్చి సందర్శించి పుస్తకాలను చూసి వారికి అవసరమైన చదివారు అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ గరుగుబిల్లి పుస్తకం పేరు పంచతంత్ర కథలు మిత్రలాభం మిత్రభేదం చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గరుగుబిల్లి శాఖ గ్రంథాలయ నిర్వహకులు నల్ల మధుసూదన్ రావు పాల్గొన్నారు.

వేపాడ : వేపాడ శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విజ్ఞాన ఘనిగా పేరొందిన గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని స్థానిక ఎంపీడీఓ సాయి కూర్మనాద్ పట్నాయక్ పేర్కొన్నారు. గ్రంథాలయ అధికారి సోమనాయుడు సారధ్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వల్లంపూడి ఎలిమెంటరీ పాఠశాల హెచ్‌ఎం అర్జునరావు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు పలు అంశాలపై అవగాహన

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం డిజిపి ఆదేశాల మేరకు మహిళా పోలీసులతో ఎస్సై సిహెచ్ గంగరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలైన గ్రామాల్లో పాత తగాదాలు గూర్చి, దిశా యాప్ డౌన్లోడింగ్ గురించి, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు: ఫోటో

రైతు భరోసా కేంద్రాన్ని ఎంపీడీఓ సందర్శన

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సోంపురం గ్రామంలో మంగళవారం రైతు భరోసా కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుర్మాద్ సాయి పట్నాయక్ సందర్శించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి గ్రీన్ అంబాసిడర్లకు గ్రామంలోని ప్రతిరోజు పర్యటించి తడి పొడి చెత్తను వేరు చేసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో అందుతున్న సేవలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ క్రికెట్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర - భోగాపురం : రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న సీఎం ప్రైజాయనీ టోర్నమెంట్ సంబంధించి సెల్లిమర్ల నియోజకవర్గ క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు 15 నవంబర్ 2022 న భోగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగాయి. ఈ ఎంపిక నాలుగు మండలాల నుండి సుమారుగా 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పాల్గొన్న 40 మందిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పి.అప్పలనాయుడు, షాకిబ్, పవన్, ధనరాజు, పి.ప్రవీణ్, బి రమేష్, ఎన్ మోహన్, ఎస్ అనిల్, ఎం.సతీష్ రెడ్డి, కె.సంజయ్, వై కృష్ణ, కె.గణపతి రెడ్డి, కె.ఏసు పాదం, భరత్ కుమార్, పి.సాయికుమార్, మహమ్మద్ జయేష్, జి.సత్యనారాయణలు నెల్లిమర్ల నియోజకవర్గ స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ ప్రతినిధి పడాల భాను ప్రకాష్, సుందర హరీష్, ప్రధానోపాధ్యాయులు వైదశ్రీరామ్, నియోజకవర్గం క్రికెట్ ఇంచార్జ్ లీలా కృష్ణ, వివిధ పాఠశాల పీడీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గురజాడ కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నాలుగెస్సుల రాజు, ప్రధాన కార్యదర్శి కె.దయానంద్, వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ లు మాట్లాడుతూ పుస్తక దాతల నుండి సేకరించిన విలువైన పుస్తకాలను అవసరమైన విద్యార్థులకు అందజేశామని అన్నారు. పుస్తకపఠనం పెంపొందించడం, గ్రంథాలయాలను అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేసేందుకు కోసం తమ సంఘం నిరంతరం పనిచేస్తుందని, పుస్తకహుండీ, ఇంటింటి గ్రంథాలయాలు లాంటి వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి ఆర్.బాలకృష్ణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మరణం సినీ పరిశ్రమకు తీరని లోటు

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : సూపర్‌స్టార్ అంటే తెలుగు తెరకు కృష్ణ అనే చెప్పక తప్పదని విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. సూపర్ స్టార్ కృష్ణ మృతి నేపథ్యంలో కృష్ణ కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరెవ్వరికీ లేని విధంగా ఆయన పేరు ముందుకూడా హీరో అని రాసిన తరువాతే ఆయన పేరు రాస్తారని,నటుడిగా దర్శకుడిగా, నిర్మాతగా, స్టుడియో అధినేతగా, మాజీ పార్లమెంటు సభ్యులుగా ఆయన ప్రతీ రంగంలోను, ప్రతి విషయంలోనూ స్ఫూర్తి దాయకంగా నిలిచారని అన్నారు. డేరింగ్, డాషింగ్, డైనమిక్ హీరో పద్మభూషణ్ కృష్ణగారి సినీ జీవిత విశేషాలపై 2013లో తాను రాసిన " సూపర్ స్టార్ " అనే పుస్తకాన్ని తన స్వగృహంలో హైదరాబాద్‌లో కృష్ణగారే స్వయంగా ఆవిష్కరించారని, ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌కు చెందిన కిన్నెర పబ్లికేషన్స్ అధినేత కిన్నెర రఘురామ్ ప్రచురించారని, ఈ నేపథ్యంలో కృష్ణ తనను అభినందించి సత్కరించారని అన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీ : సర్పంచ్ అప్పలరాజు

విశాలాంధ్ర - పూసపాటిరేగ : మండలంలో అధికారంలో ఉన్న పార్టీ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఆటంకాలు సృష్టిస్తుందని తమను ఓడించిన గ్రామానికి ఎటువంటి అభివృద్ధి పనులు జరగకుండా ఉండాలని ప్రతిదానికి అడ్డుపడుతుందని రెల్లివలస సర్పంచ్ హిప్రాతు అప్పల రాజు వాపోయారు గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆమె ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ స్థానిక గ్రామ నాయకులు మంచి చెడ్డలు దృశ్య గ్రామ ప్రజలు సర్పంచ్గా అధికార పార్టీలు ఓడించి తమకు సర్పంచ్ పదవిని ఇచ్చారని వారిపై కక్ష కట్టిన అధికార పార్టీ ప్రతినిధులు గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం జరగకుండా అడ్డుకుంటున్నారని ఆమె వాపోయారు గత గ్రామసభల్లో ప్రతిపాదించిన పనులు ఏ ఒక్కటీ ఇంతవరకు పూర్తి కాకపోవడం దీనికి నిదర్శనమని ఆమె తెలిపారు మనం ఎంత పెద్ద నాయకులు అయినా మొదటిగా ఈ ఊరు పౌరులమని ఈ ఊరు అభివృద్ధి తర్వాతే ఏదైనా అని తెలుసుకున్నప్పుడు మాత్రమే ప్రజలు ఎవరినైనా అంగీకరిస్తారని పలికారు అధికారులు కూడా తెలియకుండా కొన్ని పనులు సర్పంచి కూడా తెలియకుండా శంకుస్థాపనలు చేసి పూర్తి చేయకుండా వదిలేశారని ఆమె దుయ్యబట్టారు. గ్రామ సభకు అధికారులు ఎవరూ రాకపోవడం చూస్తే అర్థమవుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పల రాజుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

యువతకి ఆదర్శ ప్రాయుడు భగవాన్ బిర్సా ముండా

కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి.వి. కట్టిమని

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గిరిజనులు దేముని స్వరూపంగా భావించే బిర్సా ముండా భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు అతడు బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడమీ కాకుండా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని అంతటి మహానుభావుని గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం ఉంచారని ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా అని కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి.వి.కట్టిమని కొనియాడారు. మంగలవారంగిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని స్థానిక సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో తొలుత భగవాన్ బిర్సాముండా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ప్రొఫెసర్ కట్టిమని మాట్లాడుతూ బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ప్రతిభ ప్రపంచ స్థాయికి చేరినిదని నేటి యువతరం ఆయన చేసిన కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్సంగ్ హీరోస్ అఫ్ ఇండియా పోస్టర్ ప్రెసెంటేషన్ ని ఆహుతులు తిలకించి వారి నిస్వార్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధులుగా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఎం వి ఎస్ గుప్త, గౌరీ ప్రసాద్ లు పాల్గొని బిర్సాలముండా నిస్వార్థ సేవలను విద్యార్థులకు వివరించారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యా నిర్వహణ అధికారి డాక్టర్ ఎం.అశోక్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయం నందు సభ్యత్వం తీసుకోవాలన్నారు. పుస్తక పఠన ద్వారా ఎన్నో విషయాలు తెలుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి ఎన్ లలిత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో తెర్లాం 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మాదకద్రావ్యాలు పై స్థానిక సాయి జూనియర్ కాలేజి లో పిల్లలకు ఈ మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు. మహిళ పోలీసులు ఎంవి తులసి మరియు కే.రమాదేవి మాట్లాడుతూ మన ప్రజలు ఎవరు అయిన ఈ మత్తు పదార్థాలు కు భానిస అయితే వాళ్ళ యొక్క నడవడిక లో తేడా వస్తుంది.దానివలన అతడు అనారోగ్యం కు గురి అవుతారని, దాని వలన అతను కుటుంభం చెదిపోతుంది అని తెలిపారు. అందువలన మీరు అందరూ ఎటువంటి దుర అలవాట్లు లేకుండా ఉండాలి కావున గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా గ్రంథాలయం ను మీరు అందరూ ఉపయోగించు కోవాలని, పుస్తక పఠనం మీరు అందరూ చదవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సాయి కాలేజి ప్రిన్సిపాల్ ఎ.కే.దుర్గ నాయుడు ఉన్నారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర - పార్వతీపురం/ బెలగాం : కుష్టు వ్యాధి నివారణపై నవంబరు 15 నుండి డిసెంబరు 5వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం సర్వే నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో కర పత్రంను ఆవిష్కరించారు. సర్వేలో ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం, పురుష వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని తెలిపారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉన్నవారు, కనుబొమ్మలు, రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనుబొమ్మలు మూతపడటం లాంటివి ఎవరికైనా ఉంటే వారు స్వచ్ఛందంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రంకి వచ్చి వివరాలను అందించాలని అన్నారు. కుష్టు వ్యాధి సులభంగా అంటుకునే అంటు వ్యాధి కాదని, ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాధి అని వివరించారు. క్షయ వ్యాధికి కారకమైన మైక్రో బాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వస్తుందని చెప్పారు. వైద్య శాస్త్రం ఎంతో అభివద్ధి చెందినా ఇంకా సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల నిరాదరణ కొనసాగుతూనే ఉందని, పూర్వకాలంలో ఈ వ్యాధికి సరైన మందు ఉండేది కాదని వివరించారు. 1873 లో హన్సన్ అనే నార్వే శాస్త్రవేత్త ఈ వ్యాధికి కారకమైన సూక్ష్మజీవిని కనుగొన్నాడని తెలిపారు. దీని వలన శాశ్వతమైన అంగవైకల్యం కలుగుతుందన్నారు. ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదించాలని వివరించారు. జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కుష్టు వ్యాధి చర్మం అసలు రంగు కంటే ముదురు లేదా లేత రంగులో ఉండే మచ్చల ద్వారా ఈ వ్యాధిని గుర్తిస్తారన్నారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి చర్మ లేదా నరాల బయాప్సీ చేసి వ్యాధిని నిర్ధారించవచ్చని ఆయన పేర్కొన్నారు. వ్యాధిని అదుపుచేయుటకు యం.డి.టి మందులను ఆరోగ్య కార్యకర్తలు ఉచితంగా పంపిణీ చేస్తారని, వాటిని వాడవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి ధవళ భాస్కరరావు., డా.వినోద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్పర్శలేని మచ్చలను పరీక్ష చేయించుకోండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శరీరంపై స్పర్శలేని మచ్చలను, రాగి రంగు మచ్చలను తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని కొట్టాం పీహెచ్సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) ఎం.తారకరావు సూచించారు. ఎస్.కోట మండలం, భర్తాపురం గ్రామంలో కుష్టు వ్యాధి గుర్తింపు కోసం ఇంటింట సర్వే కార్యక్రమం మంగళవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీహెచ్ఓ మాట్లాడుతూ చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, అరి చేతులు, కాళ్లపై నొప్పిలేని పుండ్లు, కాళ్ళు, చేతుల నరములు తిమ్మిరిగా ఉండటం, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, కనురెప్పలు మూతపడక పోవడం, ఎప్పటికప్పుడు చేతుల నుండి వస్తువులు పట్టుతప్పి జారిపోవడం వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఇదిలావుండగా కొట్టాం పీహెచ్సీ పరిధిలోని 72 గ్రామాలకు గాను 56 టీములు వచ్చే నెల 05వ తేదీ వరకు కుష్టు వ్యాధి గుర్తింపు కోసం ఇంటింట సర్వే చేపట్టనున్నాయని వెల్లడించారు. కుష్ఠును ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడితే నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి క్రాంతి, ఏ ఎన్ ఎం రామలక్ష్మి, ఆశాలు కె.శారద, నాగమణి, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల గ్రంథాలయాలను సద్విని చేసుకోవాలి

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం జండా మహల్ జంక్షన్ వద్ద 55వ గ్రంథాలయ వారోత్స వాలు లైబ్రరీ స్వర్ణకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ పాల్గొని విద్యా ర్థులు గ్రంథాలయాల్లో ఉన్న విలువైన పుస్తకాలతో విజ్ఞానం సంపాదించుకొని వివిధ పోటీ పరీక్షల్లో మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని, మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది బొత్స రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని జియో సంస్థ వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. ఆరోగ్య వాతావరణమే లక్ష్యంగా పనిచేస్తున్న గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో పెదఖండేపల్లి రహదారిలో గల సెంటర్ ఫర్ యోగ అండ్ మెడిటేషన్ (సిమ్) కార్యాలయం వద్ద ఫైకస్ బెంజమినా మొక్కలను మంగళవారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజు, పెళ్లి రోజులను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు అవసరమైన మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు బి.హృషీకేష్, లాస్య శ్రీ పాల్గొన్నారు.

రూ.19 లక్షలతో వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - వేపాడ/కొత్తవలస : కొత్తవలస మండలంలోని గొల్లల పాలెంలో గ్రామంలో జలజీవన్ మిషన్ లో భాగంగా రూ.19లక్షల వ్యయంతో 30 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.ఈ పథకం ద్వారా తాగునీటి సదుపాయాన్ని అందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజల నిత్యావసరమైన తాగునీరుకు నిధులను మంజూరు చేసి ప్రజల అవసరాలను తీరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని అన్నారు.కాగా గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి,మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు,ఏఎంసి వైస్ చైర్మన్ బొంతల వెంకటరావు,నీలాద్రి రమణ, బాలామణి, కోర్రాయి రాము నాయుడు,పైడిరాజు, పంచదారల శ్రీను,మండల యువజన విభాగ అధ్యక్షుడు ఐతంశెట్టి అనిల్, జామి సాల్మన్ రాజు మరియు ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ పైడిరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ సన్యాసిరావు పాల్గొన్నారు.

లింగాలవలస పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని లింగాల వలస గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను గజపతినగరం ఎంఈఓ ఎస్ విమలమ్మ మంగళవారం సందర్శించారు. మౌలిక వసతులు తో పాటు తరగతి వారీగా పిల్లల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు యొక్క డైరీ మరియు పాఠ్యాంశాల ప్రణాళిక పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రెడ్డి పాల్గొన్నారు

సైబర్ సెక్యూరిటీపై లెండిలో రెండు రోజుల వర్క్‌షాప్

విశాలాంధ్ర - డెంకాద : లెండిలో సైబర్ సెక్యూరిటీపై రెండు రోజుల వర్క్‌షాప్ మంగళవారం నిర్వహించారు. లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యొక్క కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ విభాగం సైబర్ సెక్యూరిటీపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ల్యాబ్స్ నుండి అప్లికేషన్ సెక్యూరిటీ లీడ్ సీనియర్ డైరెక్టర్ శైలజా వల్లమూడి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ప్రస్తుతం సోషల్ ఇంజనీరింగ్ దాడులు ఏవిధంగా జరుగుతున్నాయో, సమాజంలోని ప్రస్తుత పరిస్థితులను ఎలా కాపాడుకోవాలి. వ్యక్తిగత డేటా మరియు తదుపరి ప్రమాదాలను క్యాప్చర్ చేయగల ఆన్‌లైన్ గేమ్‌ల కోసం %బూరా% లేదా లింక్‌లను షేర్ చేయరాదని కూడా ఆమె భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రకటించారు. మరో ట్రైనర్ శ్రీ సాయి సతీష్ %జజురా%, ఇండియన్ సర్వర్స్, ప్రెసిడెంట్, %రా×వీజు=% సొసైటీ, ఈ కార్యక్రమంలో పాల్గొని భద్రతపై వివిధ అంశాలను ప్రయోగాత్మక వివరించ సాగారు మరియు సైబర్ సెక్యూరిటీ మరియు గోప్యత లో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థినులకు విమెన్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ప్రైవసీ (WiCSP) ఉద్యమంలో భాగంగా ఇంటర్న్‌షిప్‌ను అందజేస్తామని చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ రామారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు కెరీర్ వైపు సాంకేతికంగా ఎదగాలని, సైబర్ దాడులను అరికట్టడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ జి ప్రకాష్ బాబు, సిఎస్ఇ హెచ్ఓడి డాక్టర్ ఎ రామారావు, వైసిఎస్పి కోఆర్డినేటర్ డా.సాధన కొడాలి, ఇతర సైబర్ కోఆర్డినేటర్లు శ్రీ అంజిరెడ్డి, వర్మ మరియు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అందుల ఆశ్రమంలో భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : విజయనగరం పట్టణం బొబ్బదిపేటకు చెందిన కోండ్రోతు చైతన్య (చైతు) పుట్టినరోజు సందర్భంగా వుడా కాలనీలో గల సారధి అందుల ఆశ్రమంలో మంగళవారం భోజనాలను పంపిణీ చేశారు. చైతన్య తల్లిదండ్రుల స్వహస్తాలతో వండిన పదార్థాలను అందులో ఆశ్రమానికి తీసుకుని వెళ్లి అక్కడ వారికి స్వయంగా భోజనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతు తల్లిదండ్రులు రమణ మరియు సత్యవతి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన

విశాలాంధ్ర - నెల్లిమర్ల : రైతుల సంక్షేమ ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని పిఎసిఎస్ చైర్ పర్సన్ అట్టాడ సీతమ్మ అన్నారు. నెల్లిమర్ల మండలం మొయిద పిఎసిఎస్ లో మంగళవారం 69వ సహకార వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సీతమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు రైతుభరోసా, పిఎం కిసాన్ వంటి పథకాలు అందించడంతో పాటు, సున్నా వడ్డీకి వ్యవసాయ రుణాలు అందిస్తున్నారని చెప్పారు. సర్పంచి అట్టాడ కృష్ణ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు సబ్సిడిపై అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ సర్పంచి మీసాల స్వామినాయుడు, నాయకులు అట్టాడ కనకారావు, యడ్ల కృష్ణ,శీర వెంకటరావు, సిఇఓ గిరిబాబు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : మోటార్ సైకిల్ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం పుట్టూరు గ్రామానికి చెందిన పి.శాంతినాయుడు స్థానిక వెంకంపేట గోలీల నుండి వైకేఎం కాలనీకి నడుచుకుంటూ వెళ్తుండగా ఆంటీ టీ కొట్టు సమీపంలో ఎదురుగా మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తి ఢీ కొట్టాడు. ఈసంఘటనలో శాంతినాయుడు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.